ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 12.జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# విద్యుత్ షాక్ తో దున్నెద్దు మృతి ?



**ఎండపల్లి, జూలై 11 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో ఓ దున్నెద్దు మృతిచెందింది. గ్రామానికి చెందిన రైతు బుద్దే తిరుపతి తన పొలంలో ఎద్దుతో దుక్కి దున్నుతుండగా, సమీపంలోని విద్యుత్ తీగ నుంచి లీకేజీ విద్యుత్ ప్రవహించి ఎద్దు విద్యుత్ఘాతానికి గురైంది.,ఎద్దు అక్కడికక్కడే మృతిచెందింది.అని రైతు తెలుపడంతో సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బాలస్వామి శారద మల్లేశం పశువైద్య అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పశువైద్య శాఖ సిబ్బంది ఎద్దు మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. పై విషయంపై మండల పశువైద్యాధికారి డాక్టర్ మనోజ్ కుమార్ ను చరవాణిలో సంప్రదించగా,మృతిచెందిన దున్నెద్దు విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని తెలిపారు. కాగా జీవనాధారమైన ఎద్దు మృతి చెందదంతో ఏం చేయాలో తోచని స్థితిలో రైతు లబోదిబో మంటూ కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



# ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**-సేవా కార్యక్రమాలతో అంబరాన్నంటిన సంబరాలు..**
**- కేక్ కటింగ్, అన్నదానాలు, రక్తదాన శిబిరాలు**

కరీంనగర్ బ్యూరో,జూలై 1 1( ప్రజాజ్యోతి ) కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం కరీంనగర్ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బీజేపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఆయన పుట్టినరోజును పండుగ వాతావరణంలో జరుపుకుంటూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.నగరంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. 42వ డివిజన్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానికులకు పూలు, పండ్లు, ఔషధ మొక్కలను పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటాలని సూచించారు.భగత్ నగర్ పోలీస్ క్వార్టర్స్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించాం



# కొత్త గ్యాస్ కనెక్షన్ కోసం ఎదురుచూపులు...

**-ప్రజల గోడు పట్టించుకునేదెవరు ?**
**-త్వరగా కనెక్షన్లు మంజూరు చేయాలని కోరుతున్న ప్రజలు,**



ఎండపల్లి జూలై 11 ప్రజా జ్యోతి మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త వంటగ్యాస్ కనెక్షన్ పొందడం సామాన్య ప్రజలకు భారంగా మారుతోంది. కొత్తగా వివాహం అయిన కుటుంబాలు, అద్దె ఇళ్లలో నివసించే వారు, ఇప్పటివరకు గ్యాస్ సౌకర్యం లేని కుటుంబాలు కొత్త కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకుందామనుకున్నవారు ,ఇంతకు ముందు వరకు దరఖాస్తు చేసుకున్న వారికి నెలలు గడుస్తున్నా కనెక్షన్లు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వినియోగదారులు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా, చిరునామా ధృవీకరణ తదితర అవసరమైన పత్రాలను అందుబాటులో ఉంచుకొని, సమర్పించినప్పటికీ,. ఒక స్పష్టమైన సమాచారం చెప్పకపోవడంతో ప్రజలు పదేపదే గ్యాస్

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- 40 వేల మంది విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందించే హరే కృష్ణ గోదాముల ఏర్పాటును పరిశీలన
- మంథని మార్కెట్ ఏరియా, ప్రభుత్వ ఆసుపత్రి, సమీకృత కార్యాలయాల సముదాయం అభివృద్ధి పనులను తనిఖీ
- రావులచెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి
- పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



# జిల్లాలో క్రీడా సంస్కృతిని పెంపొందించాలి

-జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్.
- ముగిసిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమం.



# బిజెపిపట్టణశాఖఆధ్వర్యంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**వేములవాడ,జులై,11:ప్రజాజ్యోతి.** కేంద్రమంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ గారి పుట్టినరోజు సందర్భంగా వేములవాడ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా భీమేశ్వర ఆలయంలో అభిషేకం అర్చన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి ప్రీతిపాధ్యమైన జోడీ కోడెమొక్కు సమర్పించుకొని అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ హిందూ జన సంరక్షకుడు సనాతన ధర్మ పరిరక్షకుడు సంజయ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ రాష్ట్ర ప్రజలకు పార్లమెంట్ పరిధి ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని కోరుకున్నారు కౌన్సిలర్స్ కుమ్మరి శంకర్ కండ్లేపు ముత్యం వంగల శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ నాయకులు రేగుల శ్రీకాంత్ మామిండ్ల లక్ష్మీరాజ్యం కటకం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం తదితరులు మాట్లాడుతూ రాజేశ్వర భీమేశ్వర స్వామివారిని సంజయ్ అన్న ఆరోగ్యంగా ఉంటూ రాష్ట్రంలో పార్టీ అధికారంలకు తెచ్చేలా వారికి బలాన్ని ఇచేలా దీవించాలని కోరుతున్నామని అన్నారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కేవలం వేములవాడ లోనే కాకుండా భారతదేశం రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఎదుగుదలకు ఎంతగానో కృషి చేస్తున్న బండి సంజయ్ గారి పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా భీమేశ్వర స్వామిని వారికి వారి కుటుంబానికి ఆరోగ్య సిరిసంపదలు మరెన్నో సేవలు చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరుకున్నామని అన్నారు కావాలని వారిపై నిందలు వేసే ఇతర పార్టీల వారికి దేవుడే బుద్ధి చెప్తాడు అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రేగుల రాజ్ కుమార్ జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్ మహిళ మోర్చ రాధిక డాక్టర్ వెంకన్న ఒపట్టణ కమిటీ నాయకులు అన్నం నరసయ్య బిల్ల కృష్ణ రేడికింది అశోక్ చిక్కుడు మల్లేశం నామాల శేఖర్ సగ్గు రాహుల్ కిరణ్ హరీష్ అభిషేక్ జగన్నాథం శ్రీనివాస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారుం

# జిల్లాలో క్రీడా సంస్కృతిని పెంపొందించాలి

**-జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్.**

**- ముగిసిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమం.**



**కరీంనగర్ బ్యూరో, జులై 11( ప్రజాజ్యోతి )**జిల్లా వ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పెంపొందించాల్సిన బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులపై ఉందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శనివారం నిర్వహించిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని ఆయన వ్యాయామ ఉపాధ్యాయులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పోర్ట్స్ యూనివర్సిటీలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల మరియు కోచ్ ల శిక్షణలోనే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుండి వచ్చిన అతిథి కోచ్ విశాల్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా శిక్షణను అందించే ముందు చేయించవలసిన ఎక్సర్ సైజు , అనంతరం చేయాల్సిన కూల్ డౌన్ ఎక్సర్సైజ్ ల గురించి వివరించారు. విద్యార్థుల శారీరక తత్వాన్ని బట్టి వారికి నచ్చే క్రీడాంశాన్ని వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపిక చేయాలన్నారు. అలాగే మరో కోచ్ మాట్లాడుతూ పాఠశాలల్లో చిన్నారులకు నిర్వహించవలసిన క్రీడలు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. అలాగే చిన్నతనంలో విద్యార్థులు చేసే తప్పిదాలను వివరిస్తూ వాడికి పరిష్కారాలను తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలల స్థాయిలో విద్యార్థులకు క్రీడల సమయంలో జరిగే వివిధ శారీరక దెబ్బలను తెలిపారు. అలాగే వాటికి పరిష్కార మార్గంగా ఫిజియోథెరపీ ఎలా చేయాలో సూచించారు. అనంతరం క్రీడా పాఠశాల విద్యార్థులతో వివిధ రకాలైన వామప్పులను చేపించి వ్యాయామ ఉపాధ్యాయులకు చూపించారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ కోచ్ రహీం, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆడపు శ్రీనివాస్ , ఏ శంకరయ్య, జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బి వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు గిన్నె లక్ష్మణ్, వంగపల్లి సూర్య ప్రకాష్, వీరన్న, కట్ట సంతోష్, డి సత్యానంద్, ఆర్ నరసయ్య, పి శ్రీనివాస్ లతోపాటు క్రీడా పాఠశాల కోచ్ లు ఇందిరా, పవన్, శ్రీకాంత్, శ్యాం,చంద్రశేఖర్, వి కిష్టయ్య,విక్రమ్, సంపత్ మరియు జిల్లాలోని 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు,ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అయోధ్య రామమందిర విరాళాల చోరీ సంఘటనకు కేంద్రప్రభుత్వం బాధ్యత వహించాలి

**- ప్రభుత్వ సలహాదారు వి హన్మంతరావు**



**ఇల్లంతకుంట జూలై 11(ప్రజజ్యోతి)**అయోధ్య రామమందిర విరాళాల చోరీ వ్యవహారానికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) శనివారం రోజు మౌన దీక్ష చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రామోజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఆయన ఈ దీక్షకు పూనుకోగా, కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ, ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. రాముడి పేరుతో భక్తుల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయల విరాళాలు స్వాహా కావడం, భక్తితో ఇచ్చిన కానుకలను దొంగిలించడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని విమర్శించారు. నిత్యం రామనామాన్ని స్మరించే కమలనాథులు ఈ చోరీలపై చోద్యం చూడటం విడ్డూరంగా ఉందన్నారు. రామమందిర పవిత్ర కార్యక్రమంలో జరిగిన భారీ అవినీతిని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయకత్వం కప్పిపుచ్చుడానికి ప్రయత్నించడం సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మతాలకు, విశ్వాసాలకు వ్యతిరేకం కాదని, అయితే మతం పేరుతో జరిగే దోపిడీని, మోసాన్ని సహించబోదని స్పష్టం చేశారు. కేంద్రం వెంటనే స్పందించి విరాళాల లెక్కలను బహిర్గతం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాముడి పేరుతో అక్రమాలు చేస్తే ప్రజలు సహించరని, ఈ దీక్ష ద్వారా కేంద్రానికి కనువిప్పు కలిగించాలన్నదే తమ ఉద్దేశమని అన్నారు. ఏళ్ల తరబడి నిరీక్షణకు తెరదించుతూ 2024 జనవరిలో ప్రారంభమైన అయోధ్య రామమందిరంలో కేవలం రెండున్నర ఏళ్లలోనే ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం భక్తులను దిగ్భ్రాంతికి గురిచేసిందని, దోషులకు కచ్చితంగా శిక్ష పడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, చైతన్య మహేందర్ రెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన ఇందిరమ్మ గృహప్రవేశం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**గంభీరావుపేట జూలై 11 (ప్రజా జ్యోతి)** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించబడ్డ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశము చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి తహసిల్దార్ మారుతి రెడ్డి పాల్గొన్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఎల్లవేళలా పేద ప్రజలకు అండగా ఉండే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోవాలి మన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని , హామీలను నెరవేర్చుకుంటూ ఆరు గ్యారెంటీలను అమలు చేసుకుంటూ ఎన్ని ఒడిదుడుకులు ఉన్న ప్రభుత్వాశీ ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇట్టి గృహప్రవేశంలో ఆర్ ఐ ప్రశాంత్ ,కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ మార్కెట్ కమిటీ ఆజాం వంగరాజరామిరెడ్డి మాజీ ఎంపీటీసీ వంగ గోపాల్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ అక్క పెల్లి రాజనర్సింహారెడ్డి మాజీ ఉపసర్పంచ్ కుకునూరు రాయనర్సు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఎలుక రాజు పెద్దూరు గణేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ కుమార్ ఎండి హేదుల్ ఎస్ కే కాజా తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి లో బండి సంజయ్ జన్మదిన వేడుకలు రక్తదానశిబిరంపాల్గొన్నబీజేపీ నాయకులు,కార్యకర్తలు

**వేములవాడ,జులై,11:ప్రజాజ్యోతి.** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. బండి సంజయ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని





ఆకాంక్షిస్తూ పలువురు యువకులు, పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. తమ ప్రియతమ నాయకుడి పుట్టినరోజున ఇలాంటి సామాజికబాధ్యతాయుతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీ యమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.?ఈ రక్తదాన శిబిరంలో బీజేపీ నాయకులు అల్లాడి రమేశ్, మొకిలె విజయేందర్, మార్తా సత్తయ్య, సిరికొండ శ్రీను, పెరుక గంగరాజు, రాజశేఖర్, శిరిడీ మల్లేశం, చారి, లింగారావుతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానిక యువకులు పాల్గొని రక్తదానం చేశారు.

## సీఎంఆర్ బియ్యం అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**-తెలంగాణ రక్షణ సేనకరీంనగర్ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్**




**కరీంనగర్ టౌన్, జులై 11 (ప్రజాజ్యోతి )**ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల బకాయిలు ఉన్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. సీఎంఆర్ బియ్యం కాజేసిన వారిని గుర్తించి ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు రైస్ మిల్లుల నుంచి ప్రభుత్వానికి సుమారు రూ.700 నుంచి రూ.800 కోట్ల వరకు బకాయిలు రావాల్సి ఉందని ఆరోపించారు. విజిలెన్స్, టాస్క్ఫోర్స్ తనిఖీల్లో అక్రమాలు బయటపడిన మిల్లులకు తిరిగి ధాన్యం కేటాయింపులు చేయడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఒకరిద్దరిపై మాత్రమే కేసులు నమోదు చేసి అసలైన అక్రమార్కులను వదిలేస్తున్నారని ఆరోపించిన ఆయన, పీడీ యాక్ట్ను అందరిపై సమానంగా అమలు చేయాలని కోరారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్లో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని, లేదంటే రైతులు, ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.సన్న బియ్యం పంపిణీకి ముందు జరిగిన దొడ్డు బియ్యం వేలం ప్రక్రియలోనూ అవకతవకలు జరిగాయని, వాటి వివరాలను త్వరలో వెల్లడిస్తామని హరిప్రసాద్ తెలిపారు.

## కొనరావుపేటలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**కొనరావుపేట, జూలై.11(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, ఆధ్వర్యంలో బీజేపీ నాయకులతో కలిసి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరంప్రభుత్వ వైద్యశాలలో రోగులకు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్, మండల నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుద్రంగిమండలకేంద్రంలోబండి సంజయ్ జన్మదినవే డుకలు





వేములవాడనియోజకవర్గంలోని రుద్రంగిమండలకేంద్రంలోబీజేపీజిల్లా కార్యదర్శినంద్యాడపు .వెంకటేష్ ఆధ్వ ర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం పు రస్కరించుకొని బీజేపీ నాయకులు రుద్రంగి మండల కేంద్రంలో స్థానిక ఇందిరా చౌక్ లో కేక్ కట్ చేసి, మొక్కలు నాటి సంబరాలునిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ బండి సంజయ్ విద్యార్థి పరిషత్ కార్యకర్తగా,స్వయంసేవక్,గాదేశంకోసం,ధర్మంకోసంఅనునిత్యంపోరాటంచేస్తూ,సామాన్యమైనకుటుంబంలోపుట్టి ,సామాన్య కార్యకర్త స్థాయి నుండిజాతీయ స్థాయిలో కేంద్ర మంత్రిగా ఎదిగిన సంజయ్ అన్న నిండు నూరేళ్ళు ఆయురారోగ్యలతో ఉండాలని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలోఅత్యున్నతమైనస్థానంలోఉండాలని,ఇలాంటిజన్మదినవేడుకలుమరెన్నోజరుపుకోవాలని ,దేశ ప్రజలకు మ రింత సేవ చేయా లని,పేద ప్రజల బాగో గులు తెలిసినవాడు,తెలంగాణ రాష్ట్రం లో పేద ప్రజల ఆపదలో అందరికంటే ముందుండే నాయకుడుబండిసంజయ్ కుమార్ అని అన్నారుతెలంగాణలో పేద ప్రజల కష్ట సుఖాల ను పాదయాత్ర ద్వారా తెలుసుకున్న వ్యక్తి,అలాంటి మహోన్నతవ్యక్తిమరెన్నో పదవులుచేపట్టిప్రజాసేవచేయాలనికోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీమండల అధ్యక్షులు పడాల గణేష్,అల్లూరి అశో క్ రెడ్డి, సీనియర్ నాయకులు బోయిని రాజు, యువ మోర్చా మండల అధ్యక్షు లు పెద్ది శ్రవణ్,గడ్డం రవీందర్, మ్యకాల శ్రీకర్,మ్యకల ఫణీంద్ర,బొబ్బిలి టీంకు, పడాల భరత్, బొబ్బిలి తరుణ్,ఆకుల మాధవ్ , పెద్ది గంగాధర్,పడాలవినయ్, కాల్వ అనిల్, బోండ్ల చందు, నారవేణి హర్ష, బిన్ను ,తదితరులు పాల్గొన్నారు

## వేములవాడమండలంరూరల్, బిజేపీ నాయకులు జిల్లా కేంద్రం లో బండి. సంజయ్ జన్మదిన వేడుకలు

**వేములవాడ,జులై,11:ప్రజాజ్యోతి.**



కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు బండి సంజయ్ జన్మదినం పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో రూరల్ బీజేపీ నాయకులు పాల్గొని జన్మదిన వేడు కలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బండి. సంజయ్ నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామినీ కోరుతూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి సీనియర్ నాయకులు మంద రాజేందర్, గోపు.ప్రవీణ్ నందగిరి. రాహుల్ గౌడ్ మల్లారం.తిరుపతి ఉపసర్పంచ్ పోగుల. రాకేష్,చిందం.కుమార్ కొండవేణి.మారుతీ ముష్కం. సంజీవ్ కార్యకర్తలునాయకులు పాల్గొన్నారు

# కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభమైన 'గోయాజ్' లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ షోరూమ్

### - ప్రారంభోత్సవం సందర్భంగా ఆకట్టుకున్న ప్రత్యేక ఆఫర్లు..



**కరీంనగర్ టౌన్ జులై 11 (ప్రజాజ్యోతి )** భారతదేశంలో ప్రముఖ లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ 'గోయాజ్' కరీంనగర్ నగరంలో తన నూతన షోరూమ్‌ను శనివారం ఘనంగా ప్రారంభించింది. సుమారు 1,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ విశాలమైన షోరూమ్‌ను సంస్థ నిర్వాహకులు, ఆహ్వానిత అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. సాంప్రదాయ వెండి ఆభరణాల నైపుణ్యానికి ఆధునిక డిజైన్లను జోడిస్తూ వినియోగదారులకు అత్యుత్తమ షాపింగ్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ షోరూమ్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. దక్షిణ భారతదేశంలో లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన గోయాజ్, కరీంనగర్‌లో షోరూమ్ ప్రారంభించడం ద్వారా తెలంగాణలో తన విస్తరణను మరింత బలోపేతం చేసుకుంటోందని పేర్కొన్నారు. ఈ షోరూమ్‌లో వివాహాలు, శుభకార్యాలు, బహుమతులు, రోజువారీ వినియోగానికి అనువైన అత్యాధునిక డిజైన్ల వెండి ఆభరణాలు, సిల్వర్ గిఫ్ట్ ఐటమ్స్, పూజా సామగ్రి, సంప్రదాయ, ఆధునిక కలెక్షన్లు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యత, విశ్వసనీయత, వైవిధ్యమే తమ ప్రత్యేకత అని నిర్వాహకులు వెల్లడించారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 11 నుంచి ఆగస్టు 2 వరకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. రూ.1 లక్షకు పైగా కొనుగోలు చేసే వారికి రూ.25 వేల విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ, రూ.50 వేల కొనుగోలుపై రూ.12,500 విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ, రూ.25 వేల కొనుగోలుపై రూ.6 వేల విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ, రూ.10 వేల కొనుగోలుపై రూ.2 వేల విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ అందజేస్తామని తెలిపారు. అలాగే అన్ని కొనుగోళ్లపై జీఎస్టీని సంస్థే భరిస్తుందని వెల్లడించారు. కరీంనగర్ ప్రజలు ఈ ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. త్వరలోనే మరిన్ని నగరాల్లో కొత్త షోరూమ్‌లను ప్రారంభించి దేశవ్యాప్తంగా గోయాజ్ సేవలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.

## బ్లూబెల్స్ హైస్కూల్‌లో ఘనంగా ప్రీ-ప్రైమరీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు




**కరీంనగర్ టౌన్ జులై 11( ప్రజా జ్యోతి )** హనుమాన్ నగర్ లోని బ్లూబెల్స్ హైస్కూల్లో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి జంగ సునీత మనోహార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్నారుల్లో విద్యతో పాటు ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సామాజిక విలువలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రతి చిన్నారి నేర్చుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రీ-ప్రైమరీ చిన్నారులు రంగురంగుల వేషధారణలో పాటలు, నృత్యాలు, వినోదాత్మక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. చిన్నారుల అమాయకపు చిరునవ్వులు, ఉత్సాహభరితమైన ప్రదర్శనలు తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆటలు, వినోద కార్యక్రమాల్లో పాల్గొని ఆనందోత్సాహాలతో వేడుకలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## కల్వచర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 1000 నోట్‌బుక్కుల విరాళం



**రామగిరి, శనివారం 11 (ప్రజాజ్యోతి)** మండలంలోని కల్వచర్ల గ్రామ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సికింద్రాబాద్ చిలుకలగూడలోని కట్ట మైసమ్మ - పోచమ్మ దేవాలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి తిరుమలాచార్యులు తన తండ్రి దివంగత సౌమిత్రి నారాయణాచార్యులు, సోదరుల జ్ఞాపకార్థంగా రూ.40 వేల విలువైన 1000 నోట్‌బుక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ పొందిన నారాయణాచార్యులు ప్రముఖ పంచాంగ, వాస్తు పండితుడిగా గుర్తింపు పొందారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ గత ఐదేళ్లుగా ప్రతి ఏడాది విద్యార్థులకు నోట్‌బుక్కులు, ఇతర విద్యా సామగ్రిని అందిస్తున్నట్లు తిరుమలాచార్యులు తెలిపారు. సొంత గ్రామంపై ఉన్న మమకారంతో పాఠశాలను సందర్శించిన ఆయన, ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు చదువుకోవడం ఆనందంగా ఉందన్నారు. మారుతీనగర్‌కు చెందిన చావ సిద్ధూ, శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 500 లాంగ్ నోట్‌బుక్కులు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 500 క్రౌన్ సైజు నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఫోన్ ద్వారా విద్యార్థులతో మాట్లాడిన తిరుమలాచార్యులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవళ్ళ వనజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు కుంట వెంకటేశం, గుండేటి సత్యనారాయణ, రమాదేవి, సత్యవతి, మల్లారం శంకర్, ఆడెపు రవి, జి. దేవేందర్, పీఈటీ సతీష్, వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సౌమిత్రి తిరుమలాచార్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధిమాటల్లోకాదు, చేతల్లోకనిపిస్తోంది

**వేములవాడ,జులై,11:ప్రజాజ్యోతి.** వేములవాడపట్టణంలోశనివారం రోజు నవేములవాడఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆది.శ్రీనివాస్కృషితోచివరిదశకు చేరుకున్నవేములవాడపట్టణవ యాడవబ్రిడ్జినిర్మాణంలోకీలకమైన చివరి స్లాబ్ పనులుకొనసాగుతున్నాయి. ప్రజలఎన్నోఏళ్లనిరీక్షణకుత్వరలోనేతెరపడనుంది, రాకపోకలకు మరింత సౌల భ్యం, వేములవాడ అభివృ ద్ధికి మరో బ లమైన వారధిగావేములవాడపట్టణం లోని తిప్పపూర్,మూడవ బ్రిడ్జి నిలవ నుంది.



# ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహన ర్యాలీ

### -- కుటుంబ నియంత్రణ పద్ధతులను సద్వినియోగం చేసుకోవాలి: డీఎంహెచ్‌వో డా. వై. పవిత్ర




**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 11 ప్రజాజ్యోతి;** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లాలోని బసంత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బసంత్‌నగర్ బస్‌స్టాండ్ వరకు సాగిన ఈ ర్యాలీలో వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు కుటుంబ నియంత్రణ, జనాభా నియంత్రణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. వై. పవిత్ర మాట్లాడుతూ జనాభా పెరుగుదల వల్ల ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. అందువల్ల ప్రజలు స్వచ్ఛందంగా కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటిస్తూ, గర్భధారణల మధ్య తగిన వ్యవధిని పాటించాలని సూచించారు. “ఒకరు ముద్దు -- ఇద్దరు హద్దు” అనే భావనతో చిన్న కుటుంబమే సంతోషకరమైన కుటుంబమని తెలిపారు.ఈ నెల 11 నుంచి 18వ తేదీ వరకు జిల్లాలో కుటుంబ నియంత్రణ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి రామగుండంలో అందుబాటులో ఉన్న కుటుంబ నియంత్రణ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాపర్-టి, అంతరా ఇంజెక్షన్, నిరోధ్, డీపీఎల్, ట్యూబెక్టమీ, వాసెక్టమీ వంటి తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ కార్యక్రమ అధికారి డా. లక్ష్మీభవాని, స్థానిక వైద్యాధికారి డా. శరళి, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీని ఆశ్రయించండి

### కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి



**కరీంనగర్ క్రైం, జూలై 11, (ప్రజాజ్యోతి):** అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీని ఆశ్రయించా లని ,అవినీతికి పాల్పడే అధి కారులు,సి బ్బంది పై కఠిన చర్యలు తీసుకుం టామని కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ జి. మహేందర్ రెడ్డి హెచ్చరి ంచారు.ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని అవినీతి అధికారుల భరతం పడతామని ఆయన పేర్కొన్నారు.శుక్రవారం కరీంనగర్ ఏసీబీ డీఎస్పీగా జి. మహేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎక్కడైనా అవినీతి,లంచాల వ్యవహారాలు చోటుచేసుకుంటే ప్రజలు ధైర్యంగా ఏసీబీని సంప్రదించాలని సూచించారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతూ వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అవినీతి నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.ప్రజలు అందించే సమాచారంతోనే అవినీతి నిరోధక శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయగలదన్నారు.24 గంటలు అందుబాటులో ఏసీబీ అధికారులుబాధితులకు అండగా నిలిచేందుకు ఏసీబీ అధికారులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు.లంచాలు తీసుకునే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అవినీతి రహిత పాలనకు కృషి చేస్తామని ప్రజలకు ఇబ్బందులు కలిగించే అవినీతి కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన వెల్లడించారు.ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి అవినీతిపై ఫిర్యాదు చేయాలని, ఏసీబీకి సహకరించాలని డీఎస్పీ మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం

### -ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలి
### - ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ రూరల్, జూలై 11, (ప్రజాజ్యోతి):** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని కరీంనగర్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై కరీంనగర్ నగరంలోని రాజశ్రీ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన పార్టీ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని,అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఓటర్ల జాబితాలో ఏ ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా చూడాలని ప్రతి బీఎల్‌ఏ తన పరిధిలోని ఓటర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఓటరు సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించాలని బీఎల్‌ఏలకు ఎదురయ్యే సమస్యలను వెంటనే ఇంచార్జీల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి అని గంగుల కమలాకర్ పేర్కొన్నారు.కరీంనగర్ నియోజకవర్గంలో బూత్ స్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి పది బూత్‌లకు ఒక ఇంచార్జిని నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలం బూత్ ఇంచార్జీలుగా సుంకిశాల సంపత్ రావు,పెండ్యాల శ్యాం సుందర్ రెడ్డి,తిప్పర్తి లక్ష్మయ్య,జువ్వాడి రాజేశ్వర్ రావు, పబ్బతి రంగారెడ్డిలను నియమించారు.నియమితులైన ఇంచార్జీలకు 2002 ఓటరు జాబితాతో పాటు పార్టీ గుర్తింపు కార్డులు,అవసరమైన సామగ్రిని అందజేశారు. బీఎల్‌ఏలకు ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి,కరీంనగర్ నియోజకవర్గ సభ్యత్వ ఇంచార్జి కొండూరు రవీందర్ రావు,మాజీ ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యేలు,పార్టీ జిల్లా అధ్యక్షులు,నగర అధ్యక్షులు,మండల అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బి జే పి మండల శాఖ ఆధ్వర్యంలో బండి జన్మదిన వేడుకల ప్రత్యేక పూజలు



**ఇల్లంతకుంట జూలై 11 (ప్రజజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామాజీపేట గ్రామంలో శ్రీ సీతారాముల దేవస్థానంలో బండి సంజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో నిరంతరం ప్రజా సేవలో కొనసాగాలని శ్రీ సీతారామచంద్ర స్వామిని పూజిస్తూ ప్రత్యేక పూజలు అర్చన నిర్వహించరూఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తిమ్మాపూర్‌లో ఘనంగా కేంద్రమంత్రి బండిసంజయ్ జన్మదిన వేడుకలు



**తిమ్మాపూర్, జులై11 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. నుస్తులాపూర్‌లో కేక్ కట్ చేసి, అక్కడి వారందరికీ స్వీట్లు పంచిపెడుతూ బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.బీజేవైఎం మహాత్మా నగర్ నాయకులు దుర్శెట్టి అజయ్, ప్రేమ్ చంద్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ మృత్యుంజయ శివాలయంలో మంత్రి బండి సంజయ్ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర్ చారి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షులు గడ్డం అరుణ్ పాల్గొన్నారు.వీరితో పాటు జిల్లా నాయకులు కొయ్యడ శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బూట్ల శ్రీనివాస్, జాడి రాజు, పుట్ట ఓం కార్, బండి స్వామి, దర్శెటి రమేశ్, గాండ్ల రాము, వేల్పుల ఓదెలు, ధోనపాటి ప్రదీప్ రెడ్డి,కామెర వెంకటేష్,పిస్కా కృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా స్కప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట జూలై 11 (ప్రజా జ్యోతి);** నాస్కాబ్ చైర్మన్ కొండూరి 2 జన్మదిన వేడుకలు గంభీరావుపేట మండల కేంద్ర లో బి ఆర్ఎస్ నాయ కుల ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ విగ్రహం వద్ద రవీందర్ రావు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఘనంగా నిర్వహించారు. అనంతరం రెండు గుడిలోన వద్ద గల హనుమాన్ ఆలయంలో కొండూరి రవీందర్ రావు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో జీవించాలని ప్రత్యేక పూజలు చేశారు. ఇది కార్యక్రమంలో పాపగారి వెంకటస్వామి గౌడ్, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, గంధడపు రాజు, ,రెడ్డి మల్ల రాజన్న, ఏగదండి స్వామి, పిట్ల శ్రీమతి, గ్యార దేవరాజ్, భార ధనరాజ్, చీరాల వెంకటస్వామి గౌడ్, పిట్ల బాబు, కొత్తపల్లి శ్రీనివాస్, కల్వకుంట్ల కిషన్ రావు, బీరువా కుతుబ్, సింగారపు నాగరాజ్ గౌడ్, ఈరవేణి శివయ్య, వెంకటరాజం, దండ వేణి మీను, పాప గారి శ్రీను తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## దొంగతుర్తిలో ఎస్ఐఆర్ కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు



ధర్మారం,జూలై 11 (ప్రజాజ్యోతి):ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలోని 11వ వార్డులో గల యాదవ సంఘం కమ్యూనిటీ భవనంలో ఎస్ఐఆర్ (ా×=) కార్యక్రమం కోసం ప్రత్యేక డెస్క్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాలు,అవసరమైన ప్రక్రియపై అవగాహన కల్పించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు పొందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడారి మంగ,వార్డు సభ్యులు కొమ్మ శ్రావణి పరమేష్, గ్రామ కార్యదర్శి సమ్మయ్య, జీపీఓ గంగ జమున,యాదవ సంఘం అధ్యక్షుడు తమ్మడవేణి అంజయ్య, అంగన్‌వాడీ టీచర్ కల్పన, ప్రమీల,కారోబార్ ప్రశాంత్ తదితరులతో పాటు గ్రామస్తులు రమేష్, కుమార్, అంజన్, గణేష్ పాల్గొన్నారు.ం

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సాయి మణికంఠ స్కూల్ విద్యార్థుల ఎంపిక




**ధర్మారం,జూలై 11 (ప్రజాజ్యోతి):**ధర్మారం మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.పాఠశాలకు చెందిన టి.సుహాని అండర్-12 విభాగంలో 5 మీటర్స్ అప్రోచ్ లాంగ్ జంప్ విభాగంలో, సునైన అండర్-8 విభాగంలో స్టాండింగ్ లాంగ్ జంప్ పోటీలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ నెల 12వ తేదీ నుంచి హైదరాబాద్‌లోని గార్డియమ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి,ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## గురుకుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్‌గా గంధం మంగ ఏకగ్రీవ ఎన్నిక




**ధర్మారం,జూలై 11 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గురుకుల పాఠశాల--కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి తల్లిదండ్రుల కమిటీ ఎన్నికలు శనివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు.ప్రభుత్వ మార్గదర్శకాలు,విద్యా శాఖ క్యాలెండర్ మేరకు నిర్వహించిన ఈ ఎన్నికల్లో తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా గంధం మంగ మహిపాల్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం.అలాగే వైస్ చైర్మన్‌గా చిట్యాల మౌనిక, జనరల్ సెక్రటరీగా ఎం. వెన్నెల,జాయింట్ సెక్రటరీగా దొమకొండ శ్రీలత, సెక్రటరీలుగా ఐ.కె.అరుణ, ఎం. సమత,కోశాధికారిగా డి. లహరి,గౌరవ సలహాదారుగా చుంచు స్వప్న ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు,తల్లిదండ్రులు అభినందించారు.వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు పాఠశాల అభివృద్ధి,విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, తల్లిదండ్రులు--పాఠశాల మధ్య సమన్వయం బలోపేతానికి కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.

## యూత్ కాంగ్రెస్ నియామక పత్రాలు అందజేత



**చొప్పదండి ,జూలై 11 (ప్రజా జ్యోతి):** యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా నూనె శేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లన్నపల్లె గ్రామానికి చెందిన బండారి రాజేష్ లకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ లో పనిచేసే అవకాశం రావడం అదృష్టమని, యువకులను పార్టీ సిద్ధాంతాలకు దగ్గరగా చేసి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని తెలిపారు. భవిష్యత్తులో గొప్ప నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ చక్కని వేదికగా ఉపయోగపడుతుం దని, తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, నియోజకవర్గ అధ్యక్షుడు వెల్మ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు నల్లాల అఖిల్, నాయకులు పురం రాజేశం, వడ్లూరి శ్రీనివాస్, పెరుమండ్ల గంగన్న, గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దం తిరుపతి, గుర్రం సుజిత్, పిట్టల వెంకటేశ్, గుర్రం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నేత్రదాత కొంక నర్సయ్యకు ఘన నివాళి..

# అవయవ, నేత్రదానంపై అవగాహన సభ



**వీణవంక, జూలై 11 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలో నేత్రదాత కొంక నర్సయ్య సంస్మరణ సభను శనివారం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరణానంతరం నేత్రాలు, అవయవాలు, శరీరాన్ని దానం చేయడం ద్వారా పలువురి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ అవయవ, నేత్రదానంపై అవగాహన పెంపొందించుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.అనంతరం నేత్రదాత కొంక నర్సయ్య కుటుంబ సభ్యులు భార్య కొంక సత్యమ్మ, కుమార్తెలు హరికృష్ణ--మణెమ్మ, ఇంద్రసేన--పద్మ, కొంక సతీష్‌లను సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికతో సత్కరించి అభినందనలు తెలిపారు.సదాశయ ఫౌండేషన్ గోదావరిఖని పట్టణ అధ్యక్షురాలు కొంక అన్నపూర్ణ మాట్లాడుతూ, కొంక నర్సయ్య కుటుంబం చూపిన సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలు, అవయవాలను దానం చేసి మానవజన్మను సార్థకం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఆకుల రాజేందర్, మేరుగు సారంగం, ఆలయ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ గాదె గుణసాగర్, కొంక ముత్తయ్యతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వీణవంక పోలీసులు కందకం తవ్వింపు



**వీణవంక, జూలై 11 (ప్రజాజ్యోతి)** వీణవంక మండలం కొండపాక శివారులోని మానేరు వాగు నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు వీణవంక పోలీసులు ఆదివారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. వాగులోకి వాహనాలు ప్రవేశించకుండా ఉండేందుకు జేసీబీ సహాయంతో కందకం తవ్వించారు.ఈ సందర్భంగా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ, మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలింపును పూర్తిగా నిర్మూలించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమ ఇసుక రవాణాపై ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, ఎక్కడైనా ఇలాంటి ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు. వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.



## బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన వేములవాడ రూరల్ బీజేపీ నాయకులు

**వేములవాడ,జులై,11:ప్రజాజ్యోతి.** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను వేములవాడ రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రజా సేవను లక్ష్యంగా చేసుకుని నిరంతరం ప్రజల కోసం కృషి చేసిన బండి సంజయ్ కుమార్ గారు సామాన్య కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి కార్పొరేటర్ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా అంచెలంచెలుగా ఎదిగారని అన్నారు.ఎంత ఉన్నత పదవులు చేపట్టినా ఒదిగి ఉండే స్వభావం ప్రజల పట్ల అంకితభావం సేవా తపన కలిగిన నాయకుడు బండి సంజయ్ కుమార్ కొనియాడారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న బండి సంజయ్ కుమార్ గారు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో చిరకాలం ప్రజాసేవ కొనసాగించాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని ఆకాంక్షించారు.జన్మదిన వేడుకల సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య పల్లికొండ నారాయణ కార్యదర్శులు మందా రాజేందర్ గుమ్మడి శ్రీనివాస్ చిందం కుమార్ హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు లింగంపల్లి సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ ఫాజుల్నగర్ ఉపసర్పంచ్ పోగుల రాకేష్ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మామిడి అనిల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**తిమ్మాపూర్ జూలై 11 ( ప్రజాజ్యోతి )**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి అనిల్ కుమార్ పితృ వియోగానికి గురైన సందర్భంగా వారి కుటుంబాన్ని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం పరామర్శించారు. మామిడి అనిల్ కుమార్ తండ్రి ప్రకాశం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. మామిడి కుటుంబంతో తనకు గల అనుబంధాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, రెడ్డిగాని రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# నియోజకవర్గంలోనే టాప్.. రాగంపేట బిఎల్ఓలను అభినందించిన బిజెపి నేత



**చొప్పదండి, జూలై 11 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో ఓటర్ల నమోదు ప్రక్రియలో ముందంజలో ఉన్న బూత్ లెవల్ అధికారులను (బిఎల్ఓ) బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామంలోని మూడు పోలింగ్ బూత్‌లలో మ్యాపింగ్ అయిన ఓట్లలో దాదాపు 70 శాతం నమోదును పూర్తి చేసి, నియోజకవర్గంలోనే మొదటి ఐదు స్థానాల్లో నిలిచినందుకు గాను బిఎల్ఓలు కుక్కల లక్ష్మణ్, మామిడి పోచయ్య, బొల్లం సరోజనలను బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ సవరణ పత్రాల నమోదులో రాగంపేట గ్రామం నియోజకవర్గంలోనే అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. ఇందుకు కృషి చేసిన బిఎల్ఓలు, ఎన్నికల అధికారులతో పాటు సహకరించిన గ్రామస్థులకు ఆయన అభినందనలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా బూత్ లెవల్ అధికారులతో పాటు పౌర సమాజం కూడా బాధ్యతగా శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఇంకా ఓటు హక్కు నమోదు చేసుకోని వారు ఉంటే, వెంటనే సంబంధిత బిఎల్ఓలను సంప్రదించి ఫారాలను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, సింగసాని కనకయ్య, నరేష్, సిరవేణి మల్లేశం, మొండయ్య, గొల్లపల్లి మునీందర్, ముంజాల అశోక్, గుండె వెంకటేష్, గసిగంటి రవి, మ్యాక ల రాములు , బసరవేణి స్వామి, తిరుపతి, రాచకొండ ఉమేష్, దుర్మొట్ల గంగరాజు, భూతగడ్డల కనకయ్య, ఎల్లాల చుక్క రెడ్డి, బోనగిరి శ్రీనివాస్, గడ్డం రాజు, ఆవుల భీమయ్య, లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

# వాతవరణ మార్పులతో జీవాలకు వ్యాదులు వచ్చే అవకాశం ఉంది

## - జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్

**తిమ్మాపూర్, జులై 11( ప్రజాజ్యోతి )** వాతావరణ మార్పుల నేపథ్యంలో జీవాలు రోగాల బారిన పడకుండా కాపాడుకునేందుకు పెంపకందారులు ముందస్తుగా వ్యాక్సిన్లు వేయించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ పిలుపునిచ్చారు.?శనివారం తిమ్మాపూర్ మండల పరిధిలోని నేదునూర్ గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో గొర్రెలు మేకలకు వేస్తున్న బ్లూటంగ్ నీలి నాలుక వ్యాధి వ్యాక్సినేషన్ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గొర్రెల మందల వద్దకు వెళ్లి పెంపకందారులతో మాట్లాడారు. ?ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం సకాలంలో వర్షాలు కురవక, వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల జీవాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి పెంపకందారులు



నిర్లక్ష్యం చేయకుండా జీవాల ఆరోగ్య రక్షణకు, వాటి ఎదుగుదలకు తప్పనిసరిగా వ్యాక్సిన్లు వేయించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత వ్యాక్సినేషన్ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.?ఈ కార్యక్రమంలో నేదునూర్ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం నాయకులు గొర్ల కాపరులు కాల్వ రాజు, కాల్వ అయిలయ్య, కాల్వ కనుకయ్య, కాల్వ సంపత్, అమరగాణి రాజయ్య, కాల్వ శ్రీనివాస్, మల్లేత్తుల అజయ్, కాల్వ లోకేష్ యాదవ్ రేణికుంట పశు వైద్య సిబ్బంది కమాలాకర్, మోజేస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- 40 వేల మంది విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందించే హరే కృష్ణ గోదాముల ఏర్పాటును పరిశీలన
- మంథని మార్కెట్ ఏరియా, ప్రభుత్వ ఆసుపత్రి, సమీకృత కార్యాలయాల సముదాయం అభివృద్ధి పనులను తనిఖీ
- రావులచెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి
- పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మంథని, జూలై 11 (ప్రజాజ్యోతి):** మంథని పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మంథని పట్టణంలో నిర్మించనున్న మార్కెట్ ఏరియాను, సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని, నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని, రావులచెరువు పునరుద్ధరణ పనులను, రావులచెరువు సమీపంలో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం, భోజనం అందించేందుకు ఏర్పాటు చేస్తున్న హరే కృష్ణ గోదాముల ఏర్పాటును పరిశీలించి అధికారులతో పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని అన్ని పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా నిర్ణీత గడువులోపు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంథనిలో నిర్మిస్తున్న మార్కెట్ ఏరియా, సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, మార్కెట్ ఏరియాలో 100 ఫీట్ల రోడ్డు పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.రావులచెరువు పునరుద్ధరణ పనులను నాణ్యతతో పూర్తి చేసి చెరువును సంరక్షించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజీ నీరు ఎట్టి పరిస్థితుల్లోనూ రావులచెరువులోకి చేరకుండా శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం హరే కృష్ణ గోదాముల ఏర్పాటును పరిశీలించిన కలెక్టర్, జిల్లాలోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం, భోజనం అందించే కార్యక్రమానికి అవసరమైన మౌలిక వసతులు, నిల్వ సదుపాయాలు, పంపిణీ ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులను వేగంగా పూర్తి చేసి కార్యక్రమాన్ని సకాలంలో ప్రారంభించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్ పెంటరి రాజు, జంబోజు శ్రీమతి సమ్మయ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గుమ్లాపూర్ లో మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**చొప్పదండి, జూలై 11 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదివి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బండి సంజయ్ కుమార్ ప్రతి సంవత్సరం ఉచిత సైకిల్ లు పంపిణీ చేస్తున్నారని, పేద విద్యార్థుల అభ్యున్నతి ధ్యేయంగా బండి సంజయ్ కుమార్ పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ అంజయ్య, కోలాపూర్ కార్తీక్, మండల సతీష్, ముద్దం చంద్, వెదిరే రాజయ్య ,గజ్జల రవి ,కంది అంజయ్య, బోడిగే మల్లేశం, కునమల్ల మధు, గద్దె శంకరయ్య ,ఉప్పు లక్ష్మయ్య, దొంత శంకరయ్య, రామడుగు నరసయ్య, లక్ష్మణ్, బత్తుల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ కు కంప్యూటర్లు, సీసీ కెమెరాలు అందజేత



**చొప్పదండి, జూలై 11 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ జడ్పిహెచ్ఎస్ కు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ. 2 లక్షల విలువైన 4 కంప్యూటర్లు 4 సీసీటీవీ కెమెరాలు అందజేశారు. సాంకేతిక విద్య అభివృద్ధి చెందడానికి, పాఠశాల భద్రతకు,విద్యార్థుల రక్షణకు ఉపయోగకరంగా ఉండే విధంగా ఈ వస్తువులు అందజేసినట్లు ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు కోలేట్ సతీష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అనేక సూచనలు సలహాలు అందజేశారు. పరికరాలను సద్వినియోగపరచుకొని భవిష్యత్తులో అత్యుత్తమంగా ఎదగాలని, దానం చేసే గుణం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనేక మోటివేషన్ విషయాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు, రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ కర్రె ప్రేమలత, మండల విద్యాధికారిని జి జ్యోతి, మాజీ సర్పంచ్ కర్రె శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముద్దసాని రంగన్న, సభ్యులు సదానందం, సంతోష్ , రంజిత్, దేవేందర్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి, సముద్రాల అంజయ్య, మాధవరపు శారద, సంఘనభట్ల సురేందర్, బండపల్లి మల్లికార్జున్, సుంకే ఉమాదేవి, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, సి ఆర్ పి లు సురేందర్, రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**చొప్పదండి, జూలై 11 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన కట్ట రాజేశం ( 40) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. తన భర్త ఈ నెల 9న ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లాడని, తన ఆచూకీ కోసం వెతుకుతుండగా రుక్మాపూర్ సైనిక్ స్కూల్ శివారులో శుక్రవారం సాయంత్రం శవమై కనిపించాడని మృతుని భార్య ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్సై వివరించారు.

## ముత్తారం జడ్పిటిసి చొప్పరి సదానందం కుటుంబాన్ని పరామర్శ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ జూలై 11 (ప్రజా జ్యోతి)**ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం తండ్రి చొప్పరి లింగయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పలువురి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం రోజున పరామర్శించి సంతాపాన్ని వెలబుచ్చారు. ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు. యండి మునీర్.ఉప సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు మేడి అశోక్ .మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎనగంటి రవి. తదితరులు ఉన్నారు.

## కొత్త గ్యాస్ కనెక్షన్ కోసం ఎదురుచూపులు...

### -ప్రజల గోడు పట్టించుకునేదెవరు ?

### -త్వరగా కనెక్షన్లు మంజూరు చేయాలని కోరుతున్న ప్రజలు,



**ఎండపల్లి జూలై 11 ప్రజా జ్యోతి** మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త వంటగ్యాస్ కనెక్షన్ పొందడం సామాన్య ప్రజలకు భారంగా మారుతోంది. కొత్తగా వివాహం అయిన కుటుంబాలు, అద్దె ఇళ్లలో నివసించే వారు, ఇప్పటివరకు గ్యాస్ సౌకర్యం లేని కుటుంబాలు కొత్త కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకుందామనుకున్నవారు ,ఇంతకు ముందు వరకు దరఖాస్తు చేసుకున్న వారికి నెలలు గడుస్తున్నా కనెక్షన్లు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వినియోగదారులు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా, చిరునామా ధృవీకరణ తదితర అవసరమైన పత్రాలను అందుబాటులో ఉంచుకొని, సమర్పించినప్పటికీ,. ఒక స్పష్టమైన సమాచారం చెప్పకపోవడంతో ప్రజలు పదేపదే గ్యాస్ ఏజెన్సీలకు వెళ్లి తిరిగి నిరాశతో వెనుదిరుగుతున్న పరిస్థితి నెలకొంది.గ్రామీణ ప్రాంతాల నుంచి ఏజెన్సీలకు పలుమార్లు వెళ్లాల్సి రావడంతో ప్రయాణ ఖర్చులు పెరగడమే కాకుండా, రోజువారీ కూలి చేసే వారు ఉపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కనెక్షన్ లేక చాలామంది ఇప్పటికీ కట్టెల పొయ్యిపైనే వంట చేయాల్సి వస్తోందని మహిళలు చెబుతున్నారు. దీంతో పొగ కారణంగా ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని పేర్కొంటున్నారు.కాగా ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి వంట గ్యాస్ లేని పేద కుటుంబాలకు కొత్త గ్యాస్ కనెక్షన్ లు ఇప్పించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు,

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు.



**మేడిపల్లి,భీమారం జూలై 11 ప్రజా జ్యోతి** హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా శనివారం రోజున మేడిపల్లి, భీమారం మండల కేంద్రంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంతేకాకుండా బండి సంజయ్ జన్మదిన పురస్కరించుకొని మేడిపల్లి మండలంలోని కట్లకుంట, భీమరం మండలంలోని రాగోజిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల 190 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఆయా గ్రామ బిజెపి నాయకులు పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు.

# ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

### -సేవా కార్యక్రమాలతో అంబరాన్నంటిన సంబరాలు..

### - కేక్ కటింగ్, అన్నదానాలు, రక్తదాన శిబిరాలు









**కరీంనగర్ బ్యూరో,జూలై 1 1( ప్రజాజ్యోతి )**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం కరీంనగర్ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బీజేపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఆయన పుట్టినరోజును పండుగ వాతావరణంలో జరుపుకుంటూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.నగరంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. 42వ డివిజన్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానికులకు పూలు, పండ్లు, ఔషధ మొక్కలను పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటాలని సూచించారు.భగత్ నగర్ పోలీస్ క్వార్టర్స్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. సుమారు 60 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూస్, సాక్సులు, బెల్టులు, టైలు, బ్యాడ్జీలు, నోట్‌బుక్స్, పెన్నులు, ఇతర స్టేషనరీ వస్తువులను అందించారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం బండి సంజయ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ద్వారా రూ.934 కోట్ల నిధులు, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.840 కోట్ల నిధులు తీసుకురావడంలో ఆయన కృషి ఉందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు.

**నగరవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు**

మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూడా బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తీగలగుట్టపల్లిలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బండి సంజయ్ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.తెలంగాణ చౌక్‌లో బీజేపీ జిల్లా శాఖ, నగరపాలక సంస్థ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో 54 కిలోల భారీ కేక్ కట్ చేశారు. అనంతరం బస్టాండ్ ఎదుట అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదం పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, దుప్పట్లు అందించారు.పార్లమెంట్ కార్యాలయం, నాకా చౌరస్తాలో నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తదాతలను అభినందించారు. 35వ డివిజన్‌లో మొక్కలు నాటారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి ప్రజలకు వైద్య పరీక్షలు, మందుల పంపిణీ చేశారు. వికలాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ ప్రస్థానం స్ఫూర్తిదాయకమని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

**జిల్లావ్యాప్తంగా వెల్లువెత్తిన అభిమానం**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్‌లు, స్వీట్ల పంపిణీ, అన్నదానాలు, రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు.వీణవంక మండలంలో బీజేపీ నాయకులు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా 1000 మొక్కలు నాటి వినూత్నంగా జన్మదిన వేడుకలు జరిపారు.బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ఆత్మీయ నాయకుడిగా బండి సంజయ్ గుర్తింపు పొందారని అన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# కోరుట్ల రాజకీయాల్లో కొత్త చర్చకు తెర..

### - తెలంగాణ రక్షణ సమితిలోకి అజారుద్దీన్ చేరిక?

### - సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన యువ నాయకుడి రాజకీయ ఎంట్రీపై ఆసక్తి



**కోరుట్ల, జూలై 11 ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అజార్ భాయ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అజారుద్దీన్ రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకోబోతున్నారనే ప్రచారం ప్రస్తుతం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఆయన త్వరలో తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) పార్టీలో చేరనున్నారనే వార్తలు సోషల్ మీడియాలో, యువతలో విస్తృతంగా వినిపిస్తున్నాయి.అజారుద్దీన్ గత కొన్ని సంవత్సరాలుగా అజార్ భాయ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువయ్యారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం, పేద విద్యార్థుల చదువులకు చేయూతనివ్వడం, అత్యవసర వైద్య సహాయం అందించడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం ద్వారా మంచి గుర్తింపు సంపాదించారు.ప్రజా సమస్యలపై స్పందిస్తూ, యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంలో అజారుద్దీన్ కీలక పాత్ర పోషించారని స్థానికులు పేర్కొంటున్నారు. ఆయన సేవా కార్యక్రమాల వల్ల కోరుట్ల పట్టణంలో మంచి పేరు సంపాదించుకోవడంతో పాటు యువతలో ప్రత్యేక ఆదరణ పొందారు.ఇలాంటి నేపథ్యంలో అజారుద్దీన్ తెలంగాణ రక్షణ సమితిలో చేరనున్నారనే వార్తలపై ఆయన అనుచరులు, యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాల్లోకి అడుగుపెడితే ప్రజా సమస్యల పరిష్కారానికి మరింతగా కృషి చేసే అవకాశం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.అయితే, తెలంగాణ రక్షణ సమితిలో చేరికపై అజారుద్దీన్ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఆయన రాజకీయ ప్రవేశంపై కోరుట్లలో ఆసక్తికర చర్చ సాగుతోంది. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

**- యువతలో ఉత్సాహం**

అజారుద్దీన్ వంటి సేవా దృక్పథం కలిగిన వ్యక్తి రాజకీయాల్లోకి రావడం వల్ల ప్రజలకు మరింత మేలు జరుగుతుందని పలువురు యువకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనసులు గెలుచుకున్న అజారుద్దీన్ రాజకీయ రంగంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పుడు కోరుట్ల పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది.